మహనీయుడు.. మన ప్రొఫెసర్

తెలంగాణ సిద్ధాంతకర్త వర్ధంతి సభలో జడ్పీ చైర్మన్ కమల్‌రాజు

ఖమ్మం/ మధిర రూరల్, జూన్ 21: తెలంగాణ ఉద్యమ భావ జాల వ్యాప్తి కోసం జీవి తాంతం కృషి చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు పేర్కొన్నారు. మధిర పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శుక్ర వారం ఏర్పాటుచేసిన ప్రొఫెసర్ వర్ధంతి కార్యక్రమానికి జడ్పీ చైర్మన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జయశంకర్ సార్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న లింగాల

పూలమాల వేస్తున్న ఉద్యమకారులు

ఖమ్మంలో..

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఖమ్మంలోని ఆయన విగ్రహం వద్ద తెలంగాణ ఉద్యమకారులు శుక్ర వారం కొవ్వొత్తులు వెలిగించి, పూల మాలలు వేసి నివాళులర్పించారు.

గంగబండతండా విద్యార్థినికి ముంబై ఐఐటీలో సీటు

కూసుమంచి, జూన్ 1: కూసుమంచి మండలం గంగబండతండాకు చెందిన బానోత్ నవ్య అనే గిరిజన విద్యార్థినికి ముంబై ఐఐటీలో సీటు లభించింది. వ్యవసాయ కుటుంబంలో జన్మించిన ఆమె.. పదో తరగతిని కూసుమంచి ఉన్నత పాఠశాలలో, ఇంటర్‌ను పరిగి గురుకుల కళాశాలలో పూర్తి చేసింది. ఇటీవలి జేఈఈ మెయిన్స్ ఫలి తాల్లో 1,251వ ర్యాంకుతో ప్రతిభ చూపి ముంబై ఐఐటీలో సీటు సాధించింది.

వృద్ధుడిని ఆదుకున్న జిల్లా సంక్షేమ శాఖ అధికారి

ఖమ్మం వ్యవసాయం, జూన్ 21: ఏ ఆధారం లేని వృద్ధుడిని జిల్లా సంక్షేమ శాఖ అధికారి (డీడబ్ల్యూవో) రాంగోపాల్‌రెడ్డి ఆదుకున్నారు. వేంసూరు మండలం లక్ష్మీన ర్సింహపురంలో కానుగుల అప్పారావు అనే వృద్ధుడు మూడు రోజుల నుంచి ఒంట రిగా తిరుగుతున్నాడు. విషయం తెలుసుకున్న డీడబ్ల్యూవో స్పందించారు. ఆయన ఆదేశంతో క్షేత్ర స్పందన అధికారి సునీల్‌కుమార్, రెస్క్యూ టీంతో ఆ గ్రామానికి వెళ్లారు. ఆ వృద్ధుడిని ఖమ్మంలోని దుర్గాభవాని వృద్ధాశ్రమంలో చేర్పించారు.

నగరంలో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

ఖమ్మం, జూన్ 21: నగరంలోని 30, 32, 33, 35, 36, 46, 47, 48 డివిజ న్లలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను మేయర్ పునుకొల్లు నీరజ శుక్రవారం పంపిణీ చేశారు. కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, నేతలు పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రి విక్రమార్కకు బిల్ కలెక్టర్ల వినతి

ఖమ్మం, జూన్ 21: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విద్యుత్ బిల్ కలెక్టర్లు గురువారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు వినతిపత్రం ఇచ్చారు. తమను ఆర్టిజన్లుగా గుర్తించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

తండ్రికి తలకొరివి పెట్టిన తనయ

కారేపల్లి, జూన్ 21: ఓ వ్యక్తికి కుమారులు లేకపోవడంతో అతడి మరణానంతరం తన కుమార్తే అతడికి తలకొరివి పెట్టింది. దహన సంస్కారాలు నిర్వహించింది. కారే పల్లి మండలం సీతారాంపురానికి చెందిన బొల్లి నాగేశ్, సావిత్రి దంపతులకు రజిత ఒక్కతే కుమార్తె. ఈ క్రమంలో తండ్రి నగేశ్ అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో అతడి ఏకైక కుమార్తె రజిత శుక్రవారం తన తండ్రికి తలకొరివి పెట్టింది.

'పంట రుణాలను మాఫీ చేయాలి'

కొణిజర్ల, జూన్ 21: రైతుల అన్ని రకాల పంట రుణాలను మాఫీ చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యా లయం ఎదుట సంఘం నాయకులు శుక్రవారం ధర్నా నిర్వహించారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **నరుకుళ్ళ వేంకేశ్వరరావు**, S/o : **సత్యనారాయణ, వయస్సు :** 36 సం॥లు, **వృత్తి** : వ్యవసాయం, **నివాసం :** ఇ.నెం. 1-184, యస్.హెచ్.ఆర్ పీడి, సత్తుపల్లి, సత్తుపల్లి మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్షయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: జిల్లా రిజిస్ట్రారు మరియు జిల్లా పరిషత్, సత్తుపల్లి సబ్ రిజిస్ట్రారు వారి ఇరాభా, సత్తుపల్లి మండల పరిషత్, సత్తుపల్లి నగర పంచాయితీ, సత్తుపల్లి గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా సోమరాజు హనుమంతరావు వీధిలో 1-184 నెంబరు గల ఇంటికి తూర్పు వైపున వున్న ఖాళీ నివేశన స్థల సర్వే నెం. 141/ఈ/అ మింజమలే 255 చ॥గ॥లు, **డాక్యుమెంట్ నెం. 4716/2016,** గల ఆస్తికి హద్దులు : **తూర్పు** : నరుకుళ్ళ మల్లిఖార్జునరావు గారి భూమి, ఆస్తి కొలత 73 అడుగులు, **దక్షిణము :** 15 అడుగుల వెడల్పు గల గిప్పు పరిచిన వారి స్వంత దారి, ఆస్తి కొలత 30 అడుగులు, **పడమర :** గిప్పు పరిచిన వారి స్వంత భూమి, ఆస్తి కొలత 60.6 అడుగులు, **ఉత్తరం :** నరుకుళ్ళ మల్లిఖార్జునరావు గారి భూమి, ఆస్తి కొలత 40 అడుగులు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-1** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **దారాపతి శారద,** W/o : **మధార్, వయస్సు :** 38 సం॥లు, **వృత్తి** : వ్యవసాయము, **నివాసం :** 6-26, గైగోళ్ళపల్లి లాలోసింగ్ తండ గ్రామము, కూసుమంచి మండలము, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **4** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్షయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా అశ్వారావుపేట రిజిస్ట్రారు మరియు కూసుమంచి సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా, కూసుమంచి రెవిన్యూ మండలము, గైగోళ్ళపల్లి రెవిన్యూ గ్రామము లాల్ సింగ్ తండ గ్రామ పంచాయితీ నందు గల R.C.C. Roof House & A.C. Sheet Roof గృహము, ఖాళీ స్థలయుక్తముగా గల H.No. 4-73 (Assessment No. 467) నకు చెందిన ఖాళీ స్థల విస్తీర్ణం 298-08 చ॥గ॥ = 249-23 చ॥మీ॥, నిర్మాణ వైశాల్యము. R.C.C. Roof House : 140-00 Sq.Fts., & A.C. Sheet Roof House (Inc Toilet) : 153-33 Sq.Fts., మరియు అందుగల సమస్త ఫిక్చర్స్, ఎల్క్ట్రికల్ ఫిట్టింగ్స్, శానిటరీ సహితముగా **డాక్యుమెంట్ నెం. 2161/2024** గల ఆస్తి స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు:** గ్రామ పంచాయితి రోడ్డు, **పడమర :** డి.సూర్య గారి గృహము, **ఉత్తరం :** డి.అచ్చమ్మ గారి గృహము, **దక్షిణం :** డి.నాగేశ్వరరావు గారి గృహము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

పేద దివ్యాంగురాలికి ఆర్థిక సాయం

ఖమ్మం/ ఖమ్మం వ్యవసాయం, జూన్ 21: నగరంలోని కమాన్‌బజా ర్‌కు చెందిన నిరుపేదరాలు కొండా పుల్లమ్మ దంపతులు టీ అమ్ము కుంటూ జీవిస్తున్నారు. వీరికి దివ్యాంగురాలైన కూతురు రాశి ఉంది. ఆమె వివాహ ఖర్చులకు ఇబ్బంది పడుతున్న పుల్లమ్మ తీవ్ర ఇబ్బందులు పడుతున్నది. ఈ విషయం తెలుసుకున్న కమాన్‌బజా ర్‌కు చెందిన వ్యాపారులు రూ.54.320 జమ చేశారు. ఈ మొత్తాన్ని 24వ డివిజన్ కార్పొరే టర్ కమర్తపు మురళి ద్వారా పుల్ల మ్మకు శుక్రవారం అందించారు. వ్యాపారులు సీతా రాజాబాబు, కమర్తపు కిరణ్, మాధవ్, శ్రావణ్, గుర్రం కవి, ఉదారపు తారానాథ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో భగీరథ సర్వే

వేంసూరు, జూన్ 21: గ్రామాల్లో తాగునీటి అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా నీటి సర ఫరా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక యాప్ ద్వారా సర్వే నిర్వహి స్తోంది. ఇందులో భాగంగా మండ లంలోని అన్ని గ్రామ పంచాయ తీల్లో గ్రామకార్యదర్శులు ఇంటిం టికీ వెళ్లి సర్వే చేపట్టారు. మిషన్ భగీ రథ నీటి సరఫరా వివరాలను, నల్లా కలెక్షన్ వివరాలను యాప్‌లో పొందుపరుస్తున్నారు. యాప్‌లో కార్యదర్శికి ఐడీ, పాస్‌వార్డ్ కేటా యించారు. దీంతో వారు గృహాల ఫొటోతో పాటు పంపు కనెక్షన్ ఫొటోలను సేకరిస్తున్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

మధిర రూరల్లో..

చింతకానిలో..

వైరా టౌన్‌లో..

ఖమ్మం సిటీలో..

పెనుబల్లిలో..

ఖమ్మం రూరల్లో..

కూసుమంచిలో..

ఒంటికి యోగా మంచిదేగా..

- యోగా అభ్యాసనాల్లో గురువులు, శిక్షకులు
- జిల్లా వ్యాప్తంగా యోగా దినోత్సవ వేడుకలు

ఖమ్మం రూరల్: గురుదక్షిణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యోగా విన్యాసాలు చేస్తున్న అభ్యాసకులు

యోగా అంటే కేవలం శారీరక శ్రమ మాత్రమే కాదని.. శ్వాస, వ్యాయామా లతో కూడిన అభ్యాసమని యోగా గురు వులు, శిక్షకులు పేర్కొన్నారు. నిత్యం యోగా చేయడం శరీరానికి, మనసుకు ఎంతో మంచిదని అన్నారు. యోగా దినో త్సవం సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలు, ప్రైవేటు సంస్థల ఆధ్వ ర్యంలో శుక్రవారం యోగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా గురువులు, శిక్షకులు యోగా విశిష్టత గురించి వివరించారు. మనుషుల్లోని ఒత్తి డిని, ఆందోళనను తగ్గించడానికి యోగా ఎంతగానో ఉపకరిస్తుందని అన్నారు. నిరాశ, నిస్పృహల నుంచి కూడా మనుషు లను బయటపడేలా చేస్తుందని వివరిం చారు. యోగా అనేది దేశంలో ఉద్భవిం చిన భౌతిక, మానసిక, ఆధ్యాత్మిక అభ్యాస మని విశదీకరించారు. కాగా, జిల్లాలోని అన్ని కార్యాలయాలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థల్లో యోగా కార్యక్రమాలు జరిగాయి. **–నమస్తే తెలంగాణ నెట్‌వర్క్**

బ్లూమింగ్ మైండ్స్‌లో..

రఘునాథపాలెంలో..

కొణిజర్లలో..

తిరుమలాయపాలెంలో..

వైరా టౌన్‌లో..

రెజొనెన్స్‌లో..

స్మార్ట్‌కిడ్జ్‌లో..

న్యూ ఇరాలో..

హార్వెస్ట్‌లో..

విన్‌ఫీల్డ్‌లో..

విద్య, వైద్యంపై కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యం

- విద్యార్థుల ఏకరూప దుస్తులు నేటికీ అందలేదు
- ప్రభుత్వాసుపత్రి నిర్వహణపై పర్యవేక్షణ లేదు
- ఫలితంగా మండల ప్రజలు అవస్థలు పడుతున్నారు
- బనిగండ్లపాడు పర్యటనలో జడ్పీ చైర్మన్ కమల్‌రాజు

ఎర్రుపాలెం, జూన్ 21: విద్య, వైద్యంపై కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తోందని జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజు విమర్శించారు. మండలంలోని బనిగండ్లపాడులో శుక్రవారం పర్యటించిన ఆయన.. వివిధ ప్రభుత్వ కార్యాలయాలను పరి శీలించారు. తొలుత బనిగండ్లపాడు జడ్పీఎస్ఎస్‌ను తనిఖీ చేసి.. ఉపాధ్యా యుల హాజరు పట్టికను పరిశీలిం చారు. పాఠశాలలోని మౌలిక సదుపా యాల గురించి హెచ్ఎంను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందు తున్న మధ్యాహ్న భోజనం గురించి వాకబు చేశారు. అనంతరం, గత బీఆ ర్ఎస్ ప్రభుత్వ పాలనలో రూ.1.60 కోట్లతో మంజూరైన ప్రభుత్వ ఆసు పత్రి నూతన భవనంలో నిర్మాణ పను లను పరిశీలించారు. వాటి గురించి వైద్యాధికారులతో అడిగి తెలుసుకు న్నారు. హాస్పిటల్లో అందుతున్న వైద్య సేవల గురించి రోగులను కూడా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విద్య, వైద్యంపై నిరంతర పర్యవేక్షణ చేస్తూ సక్రమమైన పరిపా లన అందించిందని గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వం ఇప్పటి వరకు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏక రూప దుస్తులు అందించలేని దుస్థి తిలో ఉందని విమర్శించారు. ప్రజాప్ర తినిధులు, నాయకులు శీలం కవిత, రామకోటేశ్వరరావు, సాంబశివరావు, సగ్గర్తి కిశోర్‌బాబు, యన్నం శ్రీనివాస్ రెడ్డి, నీలం రవికుమార్, రామిరెడ్డి వెంకటేశ్వరరావు, ఇనుపనూరి భాస్క ర్‌రావు, శీలం నరేందర్‌రెడ్డి, శ్రీపాల శెట్టి తిరుపతిరావు, శీలం కృష్ణారెడ్డి, భూక్యా రాము, దొరడ్ల రాంబాబు, బాలాజీ, అద్దంకి కిశోర్ పాల్గొన్నారు.

పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న జడ్పీ చైర్మన్ కమల్‌రాజు

విధులు సమర్థంగా నిర్వహించాలి: కలెక్టర్

అధికారులను పరిచయం చేసుకుంటున్న కలెక్టర్ ఖాన్

మామిళ్లగూడెం, జూన్ 21: అధికా రులు, సిబ్బంది తమ విధులను సమ ర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఆయన శుక్రవారం కలెక్ట రేట్‌లోని సమా వేశ మంది రంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వ హించారు. ప్రభుత్వ పథ కాల ఫలాలన్నీ చిట్టచివరి లబ్దిదారుకూ అందేలా చ ర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ ఫైనాన్స్, ఇన్వెస్ట్‌మెంట్‌పై అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. ఉద్యోగుల హెల్త్ ప్రొఫైల్ సేకరిస్తామన్నారు. ఐడీ వోసీలో ప్లాస్టిక్ వినియోగం తగ్గించాల న్నారు. జిల్లా అధికారులను పరి చయం చేసుకున్నారు. ఐడీవోసీ భవన సముదాయం అంతా కలెక్టర్ కలియతిరిగి పరిశీలించారు. సంక్షేమ అధికారి కార్యాలయాన్ని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఏర్పాటు చేయాలన్నారు. భవన సముదాయంలో బ్యాంక్, ఏటీఎం, మీ సేవ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, డీఆర్‌వో ఎం.రాజేశ్వరి, డీఆర్డీవో సన్యాసయ్య, కలెక్టరేట్ ఏవో అరుణ, కేర్ టేకర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పరీక్షల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ పరీక్షల నిర్వహణకు అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేస్తు న్నట్లు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్ర వారం తెలిపారు. కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ ద్వారా ఈ నెల 24 నుంచి 29 వరకు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులకు, 30 నుంచి జూలై 4వ తేదీ వరకు డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ పోస్టులకు పరీక్షలను నిర్వ హించనున్నట్లు వివరించారు. జిల్లాలో ఎనిమిది పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

ముదిగొండ, జూన్ 21: కల్యాణ లక్ష్మి, షాదీము బారక్ లబ్ధిదారులకు శనివారం చెక్కులు పంపిణీ చేయనున్నట్లు ఇన్‌చార్జి తహసీల్దార్ కరుణాకర్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. ముదిగొండలోని మండల పరిషత్ కార్యాలయంలో మధ్యాహ్నం రెండు గంట లకు జరిగే కార్యక్రమంలో 27 మంది లబ్ధిదారు లకు చెక్కులు అందజేయనున్నట్లు చెప్పారు. లబ్ధిదా రులు సరైన ధ్రువపత్రాలతో సకాలంలో హాజరుకా వాలని సూచించారు.

తెట్టెలపాడులో రెవెన్యూ గ్రామసభ

తిరుమలాయపాలెం, జూన్ 21: మండలంలోని తెట్టెలపాడులో శుక్రవారం రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. తహసీల్దార్ రామకృష్ణ ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఈ గ్రామసభలో భూ సమ స్యలపై రైతుల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ఆర్ఐ వీరయ్య, అధికారులు పాల్గొన్నారు.

గోపా నాయకుడికి సేవారత్న అవార్డు

ఖమ్మం వ్యవసాయం, జూన్ 21: గౌడ అఫీషి యల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) జిల్లా ఉపాధ్యక్షుడు తోడేటి దుర్గాప్రసాద్‌గౌడ్‌కు జాతీయ సేవా రత్న అవార్డును మానవ హక్కుల ప్రజాసమితి ప్రకటించింది. సమితి జాతీయ చైర్ పర్సన్ చలమల హైమావతి శుక్రవారం ఈ అవా ర్డును దుర్గాప్రసాద్‌కు అందించి సత్కరించారు.

మాజీ ఎంపీ నామా సంతాపం

ఖమ్మం, జూన్ 21: బోనకల్లు మండలం ఆళ్ల పాడు గోవిందాపురం గ్రామస్తుడు భాగం బాగేశ్వర రావు ఇటీవల మృతిచెందారు. ఆయన కుటుంబీకు లను ఖమ్మం మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు శుక్రవారం ఫోన్‌లో పరామర్శించారు. సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు.

భూముల మార్కెట్ విలువపై అదనపు కలెక్టర్ సమీక్ష

ఖమ్మం, జూన్ 21: జిల్లాలోని భూముల మార్కెట్ విలు వపై అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ శుక్రవారం కలె క్టరేట్ సమావేశ మందిరంలో సమీక్షించారు. భూముల మార్కెట్ విలువను ప్రతి రెండేళ్లకోసారి సమీక్షించనున్నట్లు చెప్పారు. గ్రామాలు, పట్టణాలు, స్థానిక పరిస్థితులను అను సరించి భూముల విలువ ఉంటుందన్నారు. ఈ నెల 29వ తేదీ వరకు సంబంధిత అధికారులు భూమి విలువ డ్రాఫ్ట్ పబ్లిష్ చేయాల్సి ఉంటుందన్నారు. సవరించిన ధరలు ఆగస్టు నుంచి అమలులో ఉంటాయన్నా. జడ్పీ సీఈవో ఎస్.వినోద్, జిల్లా రిజిస్ట్రార్ చిట్టిమల్ల అశోక్ కుమార్, ఆర్‌డీవో గణేష్, తహసీల్దారులు, ఎంపీడీవోలు, సబ్ రిజిస్ట్రార్లు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏసీ మధుసూదన్‌నాయక్

రైతులు సంతోషంగా ఉండాలి: ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి టౌన్, జూన్ 21: రైతులు సుఖసంతో షాలతో ఉండాలని, ఈ ఏడాది పంటలు పుష్కు లంగా పండాలని ఎమ్మెల్యే మట్టా రాగమయి ఆకాం క్షించారు. మండలంలోని బేతుపల్లి, తాలమడ గ్రామాల్లో శుక్రవారం జరిగిన ఏరువాక కార్యక్రమా లకు ఆమె హాజరయ్యారు. పొలంలో నాగలి దున్ని ఏరువాకను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పాడిపంటలతో రైతులు సంతో షంగా ఉండాలని ఆకాంక్షించారు. రైతు సోదరులకు తమ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని అన్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా నీటిని అందించి పాడిపంటలతో సస్యశ్యామలం చేస్తామని అన్నారు.

ఏరువాక ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాగమయి

సీడ్ కం ఫెర్టీ డ్రిల్ ద్వారా రైతులకు మేలు: ఏవో

కూసుమంచి, జూన్ 21: సీడ్ కం ఫెర్టీ డ్రిల్ విధానం ద్వారా వరి రైతులకు ఎంతో మేలు కలుగుతుందని ఏవో వాణి పేర్కొన్నారు. ఈ యంత్రం ద్వారా పొడి దుక్కిలో నేరుగా విత్త నాలను చల్లుకోవచ్చని, దీనివల్ల ఎకరానికి సుమారు రూ.8 వేల వరకూ ఖర్చు తగ్గుతుందని అన్నారు. 15 నుంచి 20 రోజుల ముందుగానే వరి పంట కోతకు వస్తుందని వివరిం చారు. మండలంలోని మల్లాయిగూడెంలో దాసరి గోపీ అనే రైతు పొలంలో సీడ్ కం ఫెర్టీ డ్రిల్ ద్వారా వరి విత్తనాలు నాటే విధానాన్ని సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులు పాత విధానంలో కరిగట్లు చేసి నాట్లు పెట్టడం వల్ల సమయం వృథా అవుతుందని, ఖర్చు ఎక్కువగా ఉంటుందని అన్నారు. ఏఈవో సౌమ్య ప్రియాంక, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

సీడ్ కం ఫెర్టీ డ్రిల్ యంత్రాన్ని పరిశీలిస్తున్న ఏవో

లారీ, ఆటో ఢీకొని ముగ్గురికి గాయాలు

కారేపల్లి, జూన్ 21: లారీ, ఆటో ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు గాయపడిన ఘటన కారేపల్లి మండలం గాంధీనగర్ సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. కారేపల్లి ఎస్సై రాజారాం కథనం ప్రకారం.. ఖమ్మం నుంచి ఇల్లెందుకు వెళ్తున్న ఆటో.. ఇల్లెందు నుంచి వస్తున్న లారీ గాంధీనగర్ సమీ పంలో శుక్రవారం ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ముగ్గురు గాయపడ్డారు. స్థానికులు వీరిని ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందిస్తున్నారు. బాధితులు వేణుకుమార్, టాటా మ్యాజిక్ డ్రైవర్ శ్రీనివాస రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

'బీజేపీ సరళీకృత విధానాలను వ్యతిరేకించాలి'

తిరుమలాయపాలెం, జూన్ 21: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరి స్తున్న సరళీకృత ఆర్థిక విధానాలను వ్యతిరేకించాలని సీపీఎం నాయకుడు మన్నెపల్లి సుబ్బారావు కోరారు. తిరుమలాయపాలెంలో ఏర్పాటుచేసిన ఆ పార్టీ మండల రాజకీయ శిక్షణ తరగతుల్లో శుక్రవారం ఆయన మాట్లాడారు.

జిల్లా ప్రధాన న్యాయమూర్తికి సన్మానం

సత్తుపల్లి టౌన్, జూన్ 21: సత్తుపల్లి కోర్టు ప్రాంగణాన్ని పరిశీలించేందుకు వచ్చిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్‌ను సత్తుపల్లి పట్టణ, మండల ఆర్యవైశ్య నాయకులు, వాసవీ క్లబ్ సభ్యులు శుక్రవారం సన్మానించారు.

'సింగరేణిని కాపాడుకునేందుకు సమ్మెకైనా సిద్ధమే..'

సత్తుపల్లి, జూన్ 21: సింగరేణిని కాపాడుకునేందుకు సమ్మెకైనా సిద్ధమేనని ఏఐటీయూసీ నాయకులు స్పష్టం చేశారు. సింగరేణి బొగ్గు గనులను కేంద్ర ప్రభుత్వం వేలం వేయాలని నిర్ణయించడాన్ని నిరసిస్తూ సత్తుపల్లి జేవీఆర్ ఓసీలో ఏఐటీయూసీ నాయకులు శుక్రవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సత్తుపల్లి బ్లాక్‌ను సింగరేణికి కేటాయించాలని డిమాండ్ చేశారు.

'బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలి'

కారేపల్లి, జూన్ 21: గిరిజన సంక్షేమ శాఖలో బదిలీలు, పదోన్నతుల షెడ్యూ ల్‌ను వెంటనే విడుదల చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి డీఎస్ నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని రేలకాయలపల్లి గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్నం భోజన విరామ సమయలో ఉపాధ్యాయులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు.

విద్యార్థులకు బ్యాగులు, నోట్ పుస్తకాలు అందజేత

చింతకాని, జూన్ 21: మండలంలోని బస్వాపురం ప్రాథమిక పాఠశాలలకు చెందిన 60 మంది పేద విద్యార్థులకు ఓ స్వచ్ఛంద సంస్థ బాధ్యులు రూ.10 వేల విలువైన బ్యాగులు, నోట